# సింగారపు శ్రీను కి ఘన నివాళి శ్రీను అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, కోల నవీన్ కుమార్

ఖమ్మం జిల్లా(శుభోదయం న్యూస్):

ఆత్మీయ మిత్రులు స్నేహ స్వభావం కలిగిన మంచి స్నేహితుడు ప్రైవేట్ హాస్పిటల్స్ పిఆర్వో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు సింగారపు శ్రీను అకస్మికంగా మరణించిన వార్త మనసుకు ఎంతో బాధ కలిగించిందని అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కోల నవీన్ కుమార్ విచార వ్యక్తం చేశారు ఆయన మరణ వార్త తెలుసుకొని వెంటనే వారి స్వగ్రామమైన విశ్వనాథపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రులు శ్రీను దాదాపు 16 సంవత్సరాలు నుంచి కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ గా పని చేస్తున్నారని, పరిచయం లేని వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది శ్రీను మాత్రమే అని గుర్తు చేశారు ఎంతోమందికి మెడికల్ ప్రాబ్లం ఉంటే ఆయన దగ్గరుండి అనేక సమస్యలను పరిష్కరించినటువంటి గొప్ప వ్యక్తి శీను అని అన్నారు ఎక్కడ కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలకరించి మాట్లాడేవారని సడన్గా అనారోగ్య సమస్యతో బాధపడుతూ చనిపోవడం చాలా విచారకరమని అన్నారు ఆయన అధ్యక్షుడిగా ఉన్న పిఆర్వో సంఘంలో కూడా ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరించేవాడు అని గుర్తు చేశారు అనంతరం కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత కూరపాటి ప్రదీప్ కుమార్ గారు మాట్లాడుతూ మంచి వ్యక్తిని కోల్పోయామని అన్నారు ఖమ్మం జిల్లాలో



కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ ఈ స్థాయిలో ఎదగడానికి మెయిన్ కారణం శీను అని మాత్రమే గుర్తు చేశారు ఆయన లేకుండా ఈరోజు ఈ హాస్పిటల్స్ ఇంత మంచి స్థాయిలో నాణ్యమైన వైద్యం అందించగలుగుతున్నాము అంటే అది కేవలం శ్రీను చేసిన కృషి మాత్రమేనని ఆయన గుర్తు చేశారు ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చూపించిన ప్రేమ అనురాగాలు ఎప్పుడూ మనతోనే ఉంటాయని అన్నారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ హాస్పటల్ సిబ్బంది, ఆయనను అభిమానించే వారు ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు

# కర్కనాగరాజు దంపతులకు 15వ వివాహ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

కూకట్పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి. యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు తన 15వ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని తన నివాసంలో సత్యనారాయణ వ్రతం, లక్ష్మి గణపతి హెూమం, మరియు శివాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండిరమేష్ గారు, జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మడి ప్రేమ్ కుమార్ గారు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, కూకట్పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల వెంగలరావు, మూసాపేట్ మాజీ కౌన్సిలర్ రామారం శ్రీశైలం గౌడ్, ముఖ్య అతిథులుగా విచ్చేసి దంపతుల ఇద్దరికీ శాలువాతో సత్కరించి పూలమాల పుష్ప గుచ్చం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ బాబురావు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, అప్పలరాజు, ప్రమోదుకుమార్,హెచ్.ఏ.ల్ కు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, హానరబుల్ ప్రెసిడెంట్ విజయ్ ప్రసాద్ గణేష్ రాంచందర్ కూతాడి కృష్ణా, నాగార్జున, వెంకటేష్ అంజీగౌడ్, కేబుల్ శ్రీనివాస్,జిల్లా గోపాల్, అంబటి శ్రీనివాస్ పంచ శీలా శ్రీనివాస్ వెంకటేష్, కోడిచర్ల అశోక్, వెంకన్న డాన్ దన్నారం వెంకటరమణ శ్రీనివాస్ కాట్రాజ్, భరత్, క్రాంతి జానకిరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్ని దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు

# హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకొని సాదుకుంటా ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు చేయూత

గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - శుభోదయం న్యూస్):

స్థానిక రామగుండం గురువారం రోజున కార్పొరేషన్ పరిధిలోని సీతా నగర్ లో నివాసం ఉంటున్న అస్లాం తన ఇంటి ముందున్న ఆటో ప్రమాదవశాత్తు అగ్ని తో దగ్ధం చేయడంతో జీవనోపాధిని కోల్పోయిన అస్లాం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాలహరీష్ రెడ్డి 10000 ఆటో డ్రైవర్ అస్లాం వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఆపదలు వస్తే కడుపులో పెట్టి కాపాడుకుంటా అంటున్నారు అంటున్నారు. రెండు రోజుల క్రితం కోల్పోయిన అస్లాం బాధతో విలపిస్తూ ఇంటి వద్ద ఉండగా అతని స్నేహితుడు వాళ్ళ హరీష్ రెడ్డికి తెలియపరచగా హరీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవడం కోసం నెలకు 12,000 ఇచ్చి వారికి తోచిన విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ



కూడా ఆ హామీని ఎంతవరకు నెరవేర్చక పోవడంతో చాలామంది ఆటో గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో అస్లాం తన జీవనోపాధిగా ఉన్న ఆటో దగ్ధం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉండగా అతని పరిస్థితిని తెలుసుకొని వ్యాల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తోచిన విధంగా ఆదుకోవడం జరిగింది అలాగే ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఈ కార్పొరేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా హాని జరిగినా అకాల మరణం పొందిన హరీష్ రెడ్డి ఫౌండేషన్ నుండి 10000 ఆర్థిక సాయం చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది ఇప్పటి వరకు దాదాపు పది మంది వరకు ఈ ఫౌండేషన్ ద్వారా మనం తోచిన విధంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసే ఆదుకుంటున్నానని దీన్ని ఆటో డ్రైవర్ అందరు కూడా సహృదయంతో స్వీకరించినందుకు వారి కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ పాలకులు మర్చిపోయిన ఈ ప్రాంతంలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా ఇబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డ వారిని నాకు తోచిన విధంగా నా ఫౌండేషన్ ద్వారా కడుపులో పెట్టి కాపాడుకుంటానని వారి హరీష్ రెడ్డి తెలియ జేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణ స్వామి, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కడారి శ్రీహరి, అనూ భయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల




పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుత

## ఇన్యుమినేటర్ ల శిక్షణ కార్యక్రమము

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ సాయి భుజంగరావ్ అధ్యక్షతన ఎన్యుమరేటర్ ల శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. 7వ మైక్రో ఇరిగేషన్ సెన్సెస్ మరియు 2వ సెన్సస్ ఆఫ్ వాటర్ బాడీస్ నమోదు గురించిన శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నీటి కుంటలు,చెరువులు,వివిధ సూక్ష్మ నీటి పారుదల వనరులను లెక్కించనున్నారు. వీటిని మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయనున్నారు ఈ కార్యక్రమం ద్వారా నీటి వనరుల లభ్యత తెలియజేయనుంది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తహసిల్దార్ సాయి భుజంగరావు పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి కార్తీక్, డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, ఎంపీఎస్ఓ వెంకట రమణ పాల్గొన్నారు.

## నేడు 72వ జాతీయ సహకార వారోత్సవాలు

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):



వారోత్సవాల ముగింపు సందర్భంగా, మెదక్ డిసిసిబి తూప్రాన్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో గుండ్రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంక్ అందించే సేవలు, సైబర్ క్రైమ్ పై బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ పై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు బ్యాంక్ మేనేజర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల సమక్షంలో అందించారు. ఈ సమావేశంలో. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్, ప్రిన్సిపల్ హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు సంతోష్, మల్లిక ఇతర ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది నరేందర్, రజని పాల్గొన్నారు

## నర్సాపూర్ నియోజకవర్గ నిరుద్యోగులకు భారీ శుభవార్త

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్)



నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో 10,000 ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేకంగా పర్మనెంట్ ఎంప్లాయిమెంట్ సెంటర్ ప్రారంభించేందుకు సౌత్ ఇండియాలో ప్రముఖ సంస్థతో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి గారు ఒప్పందం కుదుర్చుకున్నారు.

**ముఖ్య వివరాలు:**

70 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి
రాబోయే రోజుల్లో రంగంలో కూడా ఉద్యోగాలు కల్పణ
ఉచిత స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సౌకర్యం
నవంబర్ నెలాఖరులోగా రిజిస్ట్రేషన్ పేజీ టోల్ఫ్రీ నెంబర్ విడుదల
డిసెంబర్ నుండి రిజిస్ట్రేషన్ ఉద్యోగాల ప్రక్రియ ప్రారంభం
కంపెనీ ప్రతినిధులు ప్రత్యక్షంగా గ్రామాల్లోకి వెళ్లి నిరుద్యోగుల అప్లికేషన్లు సేకరణ

## బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి గారు

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):







నర్సాపూర్ మండలం ఆత్మపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన పలువురు కుటుంబాలను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖంలో భాగస్వాములైన రాజిరెడ్డి గారు, అవసరమైన సమయంలో సహాయం, మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

